https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం / ఆగస్టు 30/ 2022
https://vijayamdaily.com

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో అధికారులకు సూచించిన కలెక్టర్



**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 29(విజయంన్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ డే"లో పలు సమస్యలకు సంబంధించి అర్జీదారుల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించి సంబంధిత

- మిగతా 2లో

# సహజసిద్ధ మట్టి ప్రతిమలను పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ..

- ప్రత్యేకంగా రూపొందించిన ఈసీవో ఫ్రెండ్లీ విత్తన గణేష ప్రతిమలు..
- పూజల అనంతరం భూమిలో నిమజ్జనం..
- పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ..

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 29(విజయంన్యూస్):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులనే పూజించి, కాలుష్యన్ని నివారిద్దామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం వీడీవోస్ కాలనీ లోని క్యాంపు కార్యాలయంలో

- మిగతా 2లో






- అశ్వాపురం కేంద్రంగా జోరుగా రేషన్ దందా...
- పక్కదారి పడుతున్న పేదల బియ్యం..
- నూకలుగా మార్చి సొమ్ము చేసుకుంటున్నా అక్రమార్కుడు..
- "భద్రం"గా సరిహద్దులు దాటిస్తున్న వైనం..
- ఎండుతున్న పేదల డొక్కలు...
- దళారులకు నిండుతున్న జేబులు...
- రేషన్ దందాలో కొత్త పుంతలు..
- పట్టించుకోని అధికారులు....

# రెచ్చిపోతున్న... రేషన్ మాఫియా

**మణుగూరు/అశ్వాపురం (విజయం న్యూస్):** ప్రతి పేదెంటి కుటుంబాల ఆకలి తీర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న రూపాయకు కేజీ రేషన్ బియ్యం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి నీరుగారిచ్చేందుకు అక్రమార్కులు తమదైన శైలిలో బియ్యం మాఫియాకు తెర లేపుతున్నారు. ప్రభుత్వం రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఎన్నో చర్యలు చేపడుతున్న అక్రమార్కులు మాత్రం తమ దందా కొనసాగిస్తూ బియ్యం మాఫియా అంతకన్నా ఎక్కువగానే చెలరేగిపోతుంది అశ్వపురం మండల కేంద్రంలో

- మిగతా 8లో



# అధిక ధరలను నియంత్రించాలని ప్రజా పంధా ర్యాలీ కలెక్టరేట్ ముట్టడి

### పోలీసులు కార్యకర్తల మధ్య తోపులాట

### కలెక్టరేట్ దూసుకెళ్లిన నాయకులు

### కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందించిన ప్రజాప్రంధా నాయకులు

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 29(విజయంన్యూస్):** ఆహార ఉత్పత్తులపై జిఎస్టిని ఎత్తివేయాలని పెరుగుతున్న గ్యాస్ పెట్రోలు డీజిల్ విద్యుత్ ఛార్జలు ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) ప్రజా పంధా ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్‌ను ముట్టడి కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. ర్యాలీ తొలిత ఎన్ఎస్పి క్యాంపులో గాల రామనరసయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ప్రారంభమై సరితా క్లినిక్ సెంటర్ సంజీవరెడ్డి భవన్ వైరా రోడ్డు మీదగా కలెక్టరేట్కు చేరుకుంది. కలెక్టరేట్ ముందు పోలీసులు నియంత్రించినప్పటికీ ప్రజా పంధా

- మిగతా 2లో





## పర్యావరణ పరిరక్షణ కోసం
# విత్తన గణపతిని పూజిద్దాం

- భావితరాల భవిష్యత్‌కు బంగారు బాటలు వేద్దాం
- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, సీపీ విష్ణు ఎస్.వారియర్
- కల్లూరులో విత్తనగణపతి విగ్రహాలు పంపిణి

**సత్తుపల్లి, ఆగస్టు 29(విజయంన్యూస్):** పర్యావరణ పరిరక్షణకై...విత్తన గణపతిని పూజించి భావితరాల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో

- మిగతా 2లో

Vijayam TV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున్న మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టీవి తెలుగు న్యూస్ చానల్

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్దంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

శాఖల అధికారులకు పరిష్కార చర్యలకై ఆదేశించారు. బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన దారేల్లి కృష్ణ తాను ఎస్సీ కులమునకు చెందిన, డిగ్రీ విద్యార్హత కలిగి ఉన్నానని తనకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కార్ లోన్ మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యకై ఎస్సీ కార్పోరేషన్ అధికారిని ఆదేశించారు. కూసుమంచి మండలం ముత్యాలగూడెంకు చెందిన సుడిగాలి శేషగిరి తనకు తాళ్ళచెరువు గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వేనెం. 221లో ఆ1లో ఒక ఎకరము భూమి తన పట్టాదారు పాసుపుస్తకములో నమోదు కాబడలేదని అట్టి భూమిని పట్టాదారు పాసుపుస్తకములో నమోదు చేయగలరని సమర్పించిన దరఖాస్తును, విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తిరుమలాయపాలెం తహశీల్దారును ఆదేశించారు. ముత్యాలగూడెంకు చెందిన సుడిగాలి వీరమ్మ తనకు తాళ్ళచెరువు రెవెన్యూపరిధిలో సర్వేనెం. 223లో ఎ.ఎ3-00 ఎకరాలు, 222లో ఎ.ఎ 0-22 కుంటలు కలదని అట్టి భూమికి పాట్టాదారు పాసు పుస్తము ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్యనిమిత్తం అదనపు కలెక్టరు సూచించినారు. ఈ టేకులపల్లి, ఖానాపురం హవేలికి చెందిన భూక్యా భావుసింగ్ తనకు రఘునాథపాలెం మండలం యం. చింతగుర్తి రెవెన్యూ పరిధిలో సర్వేనెం. 269/1/అ/2,లో గల ఒక ఎకరము 30 కుంటల వ్యవసాయ పట్టాభూమి ధరణిలో ప్రొబైటెడ్ ప్రాపర్టీస్ అని వస్తున్నదని, తగిన విచారణ చేసి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్యనిమిత్తం సంబధిత అధికారిని ఆదేశించినారు. చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామంకు చెందిన దామెర్ల కుమారి తనకు ప్రభుత్వం వారు ఇచ్చిన ఇళ్ళ పట్టాలోని ప్లాట్ నెం. 488ను వేరొకరు ఆక్రమించుకొన్నారని తగిన విచారణ చేపట్టి తనకు న్యాయం చేయగరలని సమర్పించిన దరఖాస్తును తగు చర్యనిమిత్తం అదనపు కలెక్టరు సూచించారు. తల్లాడ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన తండు వెంకన్న తన కుమారుడు బినేష్ కి 8వ తరగతికి గురుకులంలో సీటు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించాల్సిందిగా సంబంధిత అధికారికి ఆదేశించినారు. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామంకు చెందిన బొలినేని భూషమ్మ తమకు గుదిమళ్ళ రెవెన్యూ పరిధిలో, వెంకటగిరి గ్రామ పరిధిలో గల భూమి సర్వేనెం. 419/1లో మొత్తం విస్తీర్ణం యఎఎ 0-31 కుంఎఎల భూమిని తన పేరుమీద పట్టా పొంది ఉందని, ఇట్టి భూమినుండి యఎఎ 0-18కుంటల భూమి గ్రీన్ ఫీల్డ్ హైవే క్రింద రోడ్డు కొరకు ప్రభుత్వంకు ఇవ్వడం జరిగిదని అట్టి భూమికి సంబంధించి అవార్డు ప్రకారం తనకు రావాల్సిన డబ్బును తన ఖాతాలో జమ చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యకై అదనపు కలెక్టర్‌కు సూచించారు.
గ్రీవెన్స్ డేలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.మధుసూదన్, జిల్లా వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సహజసిద్ద మట్టి ప్రతిమలను పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ..

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పువ్వాడ ప్రత్యేక చొరవతో సమకూర్చిన సహజమైన మట్టి తో చేసిన వినాయకుడి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాలుష్యం లేని పర్యావరణ హితం కోరే ఏకో ఫ్రెండ్లీ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ప్రజలకు మంత్రి పువ్వాడ విజ్ఞప్తి చేశారు. సహజసిద్ధమైన ఏకో ఫ్రెండ్లీ విత్తన గణేష వినాయకుడి విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. పూజలు అనంతరం భూమిలో నిమజ్జనం చేయడం ద్వారా సీడ్ గణేష్‌లో గల విత్తనం మొక్కలుగా ఎదుగుతాయి తద్వారా పర్యావరణాన్ని కపాడిన వారం అవుతామని పేర్కొన్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాల వల్ల ఎలాంటి హాని ఉండదని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ముఖ్యంగా నీరు కలుషితమై జలచరాల ఉనికికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ, చెరువుల సంరక్షణ కోసం మట్టి విగ్రహాలనే ప్రతిష్టించాలని, పర్యావరణహితం కొరకు రసాయనాలతో చేసిన విగ్రహాలను తగ్గించి మట్టి విగ్రహాలు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మయోర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ కమర్తపు మురళి, నాయకులు ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, తాజుద్దీన్, కన్నం ప్రసన్న కృష్ణ, బత్తుల మురళి తదితరులు ఉన్నారు.

# అధిక ధరలను నియంత్రించాలని ప్రజా పంథా ర్యాలీ కలెక్టరేట్ ముట్టడి

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు పోలీసుల మధ్య తీవ్రమైన తోపులాటతో కలెక్టరేట్లోకి వందలాది మంది కార్యకర్తలు దూసుకెళ్లారు. కలెక్టరేట్ ముందు బైఠాయించి జీఎస్టీని ఎత్తివేయాలని ధరలు నియంత్రించాలని నినదించారు. గబ్బర్ సింగ్ టాక్స్ ఎత్తివేయాలి ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మోడీ అధికారంలోకి వచ్చిన 100 రోజులకే ధరల తగ్గిస్తారని హామీ ఇచ్చి ఎనిమిది ఏళ్లలో అత్యధిక ధరలు పెంచారని సిపిఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు విమర్శించారు. జీఎస్టీ కాస్త గబ్బర్ సింగ్ ట్యాక్స్ లా మారి సామాన్య పేద మధ్యతరగతి ప్రజలను హింసిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీగా వాడే ఆహార ఉత్పత్తులపై జిఎస్టి టాక్స్ వేయటం దుర్మార్గం. గుర్రపు పందాలు జూదము లాంటి వాటిపై జిఎస్టి మినహాయించి పాలు పెన్సిళ్లు పంచదార లాంటి నిత్యవసర వస్తువులపై జిఎస్టి వేయటం ఏమిటని ఆయన అన్నారు ప్రజలపై బారాలు మోపి పోగుపడ్డ కోట్ల రూపాయలును కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు కనీస వేతనలు ఇవ్వకుండా, ఉపాధి హామీ లేకుండా, ఉద్యోగాలు లేవకుండా ధరలభారంతో ఎలా జీవించాలని ప్రశ్నించారు. ప్రజా పంథా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు ధర్నాలకి పూనుకున్నామని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచుతున్న అన్ని రకాల భారాలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ప్రతినిధి బృందం




కలెక్టర్ ని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా పంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, శివలింగం మలీదు నాగేశ్వరరావు ,, సివై పుల్లయ్య, కే అర్జున్ రావు, రామయ్య, బందెల వెంకయ్య, వెంకన్న, ఆవుల అశోక్ ,లాల్మీయ, లలిత, శిరోమణి ,ఝాన్సీ, శ్రీను, కమకోటి నాగేశ్వరరావు, గంటా శ్రీను, శరత్ ,ఆజాద్ ,వెంకటేష్, భరత్, రాకేష్, సురేష్, కుర్ర ఎంకన్న మారుతి మల్లయ్య కే లోతు లక్ష్మణ్ గుమ్మడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం విత్తన గణపతిని పూజిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కల్లూరులో చేపట్టిన విత్తన గణపతి విగ్రహాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య తిధిగా హజరైన సండ్ర వెంకటవీరయ్య, విష్ణు ఎస్.వారియర్ విత్తన గణపతి విగ్రహాలను స్థానికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లా డుతూ... ప్రకృతిని కాపాడుకోడానికి విత్తన గణేశుడిని ముందుకు తీసుకెళ్లి మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడుదామన్నారు.



పర్యావరణ హితమైన ఇలాంటి కార్యక్రమాలపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ వినాయక చవితికి విత్తన గణపతి విగ్రహాలను ప్రజలకు పంచాలని తద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడుదాం అంటూ పర్యావరణానని కాపాడే బాధ్యతను గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణకై.. మన ఇంట్లో విత్తన గణపతినే పూజిద్దాం.. అనంతరం ఒక మొక్కకు జన్మనిద్దాం అంటూ పిలుపునిచ్చారు. గణేశునితో పాటు ఇచ్చే కొబ్బరిపీచు తొట్టిలోని ఆ విత్తనాలు 7 రోజుల్లో మొలకెత్తుతాయని అన్నారు. పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను పూజకు ఉపయోగించే విధంగా ఒక ఆకర్షణీయమైన బ్యాగ్‌లో విత్తన గణేషుడి విగ్రహాన్ని ప్యాక్ చేసి ఈ కార్యక్రమంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైరా ఏసీపీ రహెమాన్ ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పంట రుణాల్లో కోత!

### పెట్టుబడి కొసం అన్నదాతల అవస్థలు!!

### సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 29(విజయంన్యూస్):** వ్యవసాయంలో అత్యంత కీలకమైన వానాకాలం సీజన్‌కు సంబంధించి రుణాల విషయంలో తెలంగాణలో బ్యాంకులు ఉదాసీనత వైఖరి అవలంబిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఖమ్మం జిల్లా ఆఫీస్ సుందరయ్య భవన్ లో జరిగిన జిల్లా ముఖ్యుల సమావేశం లో మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల మేరకు ప్రధానంగా సన్న,చిన్నకారు రైతులకు రుణాలు అందించడంలో బ్యాంకులు లక్ష్యాలను చేరుకోవడం లేదని విమర్శించారు.బ్యాంకుల నుండి అన్నదాతలకు సహకారం నామమాత్రంగానే ఉందన్నారు.ప్రస్తుతం వానాకాలం సీజన్ లో రైతులకు పంట రుణాలు ఇవ్వడం లో బ్యాంకులు మొండి చెయ్యి చూపుతున్నాయని ఆరోపించారు.

జిల్లాల్లోలీడ్ బ్యాంకుల ఆధ్వర్యంలో జిల్లా రుణం ప్రణాళికలు ఆమోదించడం లో మరింత తీవ్ర జాప్యం అవుతుందని అన్నారు. రెండు నెలల అయిన జిల్లా రుణ ప్రణాళికలు ఖరారు కాకపోవడంతో రైతులకు రుణాలు అందడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులకు సాగు పెట్టుబడి ఖర్చులు కోసం అధిక వడ్డిలకు ప్రైవేటు అప్పులు తప్పడం లేదన్నారు. వరి,పత్తి లాంటి ఎ పంటలు సాగు చేయాలన్నా ఎకరానికి 40వేలు మించి పెట్టుబడి అవుతుందని, ప్రభుత్వం రైతు బంధు పేరిట 5వేలు మాత్రమే ఇవ్వడం తో సాగు పెట్టుబడి ఖర్చులు కోసం అధిక వడ్డిలకు ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు వద్ద అప్పులు చేస్తున్నారు.ఫలితంగా రైతులు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రం, జిల్లా కమిటీ సభ్యులు విష్ణు, జిల్లా నాయకులు యస్.కె.మీరా, బత్తిని ఉపేందర్, నాగమణి,పడిగిల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు

### ప్రజాభవన్‌లో రక్తదాన శిబిరం

### హాజరైన పలువురు ప్రముఖులు

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 29(విజయం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ శాసనసభక్షనేత మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలను ఖమ్మం ప్రజాభవన్ కార్యాలయంలో సోమవారం



సూర్య విక్రమాదిత్య పుట్టినరోజును పురస్కరించుకొని తల సేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు జావిద్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బీసీ సెల్ జిల్లా



అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం లు, చింతకాని యూత్ కాంగ్రెస్ నాయకులు నాగార్జున, అనిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువత ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు, జ్యూస్ పంపిణీ చేశారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన నిర్వాహకులను నగరాధ్యక్షులు మొహమ్మద్ జావిద్ గారు అభినందించారు. సూర్య విక్రమాదిత్య నిండు నూరేళ్లు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకులు బాలాజీ నాయక్, వడ్డే నారాయణరావు రక్తదానం చేసిన వారిలో భట్టి విక్రమార్క గారి పిఎ తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, పి. బ్రహ్మాచారి, ఎస్. బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యం

### నూతన పింఛన్ దారులకు ధృవీకరణ పత్రాలను పంపిణి చేసిన మంత్రి పువ్వాడ




**ఖమ్మంప్రతినిధి, ఆగ్టసు 29(విజయంన్యూస్):** అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నియోజకవర్గంకు కొత్తగా మంజూరైన పింఛన్ ధ్రువపత్రాలను సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు. 57 సంవత్సరాలు పూర్తి అయిన వృద్దులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలనే నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యాప్త పంపిణీలో భాగంగా సోమవారం ఖమ్మం లో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ గరితో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఖమ్మం కార్పొరేషన్ పాండురంగపురం జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల అవరణంలో 2, 3,4, 5 %డ% 6 డివిజన్‌ల లబ్ధిదారులకు పెన్షన్ గుర్తింపు కార్డ్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో రూ.200 ఇవ్వడానికే తీవ్ర ఇబ్బంది పడిన ఘటనల నుండి నేడు రూ.3వేల వరకు పెన్షన్ లు ఇవ్వడం తెలంగాణ ప్రభుత్వంకే సాధ్యమైంది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 57 సంవత్సరాలు నిండిన పేదలందరికీ10 లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆసరా పింఛన్లు అందిస్తుందన్నారు. ఖమ్మంలో ప్రస్తుత 1.50 లక్షలు ఇస్తుండగా అదనంగా నేడు 49 వేల కొత్త పెన్షన్ లు ఇవ్వటం గర్వకారణమన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. డయాలసిస్ రోగులకు ఉచితంగా వైద్యం అందించడంతో పాటు వారికి కూడా పెన్షన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల స్వాగతిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి సంక్షేమం అగలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు కేవలం దుష్ప్రచారం చేసి తమ పబ్బం గడుపుకోవడనికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

# భాస్వరం కరిగించే బ్యాక్టీరియాతోనే రైతులకు మేలు

### గోపాలరావుపేటలో క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహణ కల్పించిన ఏవో

**కూసుమంచి, ఆగస్టు 29(విజయంన్యూస్):** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు క్లస్టర్ లోని గోపాలరావుపేట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి భాస్వరం కరిగించే బ్యాక్టీరియా యొక్క ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. బెల్లం జగదీష్, పోటు వెంకటేశ్వర్లు రైతుల వ్యవసాయ క్షేత్రంలో



పిఎస్బి ద్రావణంలోనారు కట్టలు ముంచే పద్ధతి ద్వారా,పిఎస్బి ద్రావణాన్ని పశువుల ఎరువుతో కలిపి ప్రధాన పొలంలో చల్లే విధానం ద్వారా ప్రదర్శన క్షేత్రాలను రైతులకు చేసి చూపించారు.భాస్వరం కరిగించు బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులో స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పి ఎస్ బి ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా, నారు కట్టలు ముంచే పద్ధతి ద్వారా మరియు ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పిఎస్బి ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలి ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువు లో ఒక లీటర్ పి ఎస్ బి ద్రావణాన్ని కలిపి చల్లుకోవాలి. ఈ రెండు విధానాలను రైతులకు ప్రదర్శన క్షేత్రం ద్వారా చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కే రవీందర్ , రైతులు పాల్గొన్నారు.

### హరితహారంలో భాగంగా

# మొక్కలు నాటిన గౌస్ పాషా

**కారేపల్లి ఆగస్టు29 (విజయం న్యూస్):** కారేపల్లి మండలం గుట్ట కింద గుంపు పంచాయతీలో సోమవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన టిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ పాషా. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుగులోత్ రవి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



# వైరాలో రేణుక చౌదరికి ఘన స్వాగతం

**వైరా ఆగస్టు 29 (విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా సత్తుపల్లి ప్రజా గర్జనకు వెళ్తున్న కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి రేణుక చౌదరికి వైరా లోని స్థానిక మధిర క్రాస్ రోడ్ నందు టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పైడిపల్లి కిషోర్ బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు రేచర్ల రాముడు రేచర్ల నాగేశ్వరరావు కట్ల నాగరాజు కట్ల సంతోష్ వెంపటి రంగారావు పానేమ్ భాస్కర్ గుత్తికొండ వీరబాబు కట్ల శ్రీకాంత్ రేచర్ల పుల్లయ్య జుంజునూరి నాగరాజు తుమ్మల గిరి వైరా మత్స్య శాఖ సొసైటీ డైరెక్టర్ గుడిమల్ల భాస్కర్ యామాల భాస్కర్ యామాల కిరణ్ బండ్ల కృష్ణ ఎస్ కే మోసిన్ తాళ్లూరి రాఘవేంద్రరావు కంభంపాటి సత్యనారాయణ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.



# రోడ్లు ధ్వంసం చేస్తే చర్యలు తప్పవు..

## పంచాయతీరాజ్ ఏఈ రైన్ హార్డ్..

**మణుగూరు ఆగస్టు 29 (విజయం న్యూస్):** పంచాయతీరాజ్ రహదారులపై



ట్రాక్టర్ల దమ్ము చక్రాలతో కానీ ఎక్స్‌వేటర్ భారీ యంత్రాలు తో రోడ్లపై ప్రయాణిస్తే కఠిన చర్యలు తప్పవని మణుగూరు పంచాయతీ రాజ్ ఏ ఈ రైన్ హార్డ్ అన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు .సోమవారం ఆయన మణుగూరులో విలేకరులతో మాట్లాడారు ఈ సందర్భంగా పగిడేరు నుండి సాంబాయి గూడెం వస్తున్న ఎస్కోవేటర్ ను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసామని ఆవాహన యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు రైతులు తమ ట్రాక్టర్లకు ఫుల్ వీల్స్ ను పంట పొలాల వద్దనే వినియోగించుకోవాలని ఆయన సూచించారు . దమ్ము చక్రాల తో, ఎక్స్‌వేటర్లతో పంచాయతీ రాజ్ రోడ్లపై ప్రయాణించడం పూర్తి నిషేధమని, నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు భారీ వాహన యజమానులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## తెలుగు భాషా దినోత్సవం

# మన స్వాభిమాన దినోత్సవం

### అందరు తప్పకుండా మాతృబాషలో మాట్లాడండి: మంత్రి పువ్వాడ అజయ్

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 29(విజయంన్యూస్):** తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు



తెలిపారు. మహా కవి, రచయిత గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా జరుపుకుంటున్న ఈ దినోత్సవం తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడుకునేందుకు దోహదపడుతుంద న్నారు. ఎన్నో యుగాలుగా ఇక్కడి ప్రజల సంస్కృతి, వారసత్వాన్ని కాపాడుతున్న తెలుగుభాషా గొప్పదనాన్ని చాటేందుకు తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపు కోవడం సంతోషంగా ఉందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. భాషలు మన సమృద్ధికి, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు ఎంతో కృషి చేస్తాయన్నారు. ఉన్నతమైన సమాజ నిర్మాణం కోసం భాష, సంస్కృతులే చక్కని పునాది వేస్తాయని భాష, సంస్కృతి, సమాజం పరంగా మనం ఎక్కడ ఉన్నామనే అంశాన్ని సింహావలోకనం చేసుకోవటం ముదాహమని తెలిపారు. మాతృభాష దినోత్సవమంటే నిజమైన స్వాభిమాన దినోత్సవమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు.

## పోషకాహార లోపం పలు విధాల శాపం

**అశ్వారావుపేట ఆగస్ట్ 29( విజయం న్యూస్):** యుక్త వయస్సు బాలికలకు సరైన పోషకాహారం లభించక పోతే,వారి ఎదుగుదలతో పాటు,భవిష్యత్ తరం వారికి ఇబ్బందులు వస్తాయని అన్నారు ములకలపల్లి మండలం జడ్పీటీసీ సున్నం నాగమణి .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం




ములకలపల్లి మండలం ములకలపల్లి రైతు వేదిక హాల్లో అంగన్ వాడీ ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా 12 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో ములకలపల్లి సర్పంచ్ బేబీ నేని వీరభద్రం శనగపాటి మెహరమణి ఎంపీటీసీ ములకలపల్లి సి.డీ. పీ.వో నాగమణి అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## కొత్త పెన్షన్ల కార్డులు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే రాములు నాయక్

**కారేపల్లి ఆగస్టు29 (విజయం న్యూస్):** కారేపల్లి మండలంలోని పాటిమిది గుంపు గ్రామంలో మంగళవారం వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ నూతన ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేయునట్లు తెలిపిన మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరిరాంబాబు, అజ్మీర వీరన్నలు.



# పేదోళ్ల ఆశాకిరణం ఎంపీ నామ

- పేదల అభ్యున్నతే నామ లక్ష్యం
- 12 మందికి రూ.5.13 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం
- చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ

**ఖమ్మం, ఆగస్టు 29:** పేద ప్రజల ఆశా కిరణం ఎంపీ నామ నాగేశ్వర రావు అని టీఆర్ఎస్ నాయకులు కనకమేడల నత్యనారాయణ పేర్కొన్నారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా నామ పేద, బడుగు, బలహీన వర్గాలకు పెద్ద ఎత్తున ఆర్థిక భరోసా కల్పిస్తూ చేయూతనందిస్తున్నారని అన్నారు. టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వర రావు ప్రత్యేక చొరవతో ఖమ్మం కార్పొరేషన్, తల్లాడ మండలానికి చెందిన 12 మందికి మంజూరైన రూ. 5 లక్షల 13 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కనకమేడల మాట్లాడుతూ తెలంగాణ సమాజాన్ని మరింత నవోదయం వైపు నడిపించే సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ మాత్రమేనని అన్నారు. కేసీఆర్ కు ఉన్న అపారమైన పరిపాలనా సామర్థ్యం వల్లనే నేడు తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దేశానికే దిశా నిర్దేశం చేసే శక్తి ఒక్క కేసీ ఆర్ కే ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మనమంతా గుండెల్లో పెట్టుకుని, కాపాడుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి



యాదవ్, టీఆర్ఎస్ నాయకులు వాకదాని కోటేశ్వరరావు, తన్నీరు రవికుమార్, తల్లాడ మండలం అన్నారుగూడెం సర్పంచ్ మారెళ్ల మల్లిఖార్జునరావు, నామ సేవా సమితి నాయకులు తాళ్లూరి హరీష్, కృష్ణప్రసాద్, మునిగంటి భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బస్సు సమస్యలు పరిష్కరించాలి

**తిరుమలాయపాలెం, ఆగస్టు 29 (విజయం న్యూస్):** మండల కేంద్రంలో గల గ్రామాల నుండి చదువుకొనుటకు వెళుతున్న విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలి పి డి ఎస్ యు,పిండిప్రోలు జూనియర్



కళాశాల నుండి ప్రధాన రహదారిపై ఉన్న మెయిన్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందించారు పి డి ఎస్ యు పాలేరు డివిజన్ కమిటీ,ఈ సందర్భంగా PDSU ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ జాయింట్ సెక్రెటరీ ఉపేందర్, పాల్గొని మాట్లాడుతూ తిరుమలయపాలెం మండల కేంద్రంలో పిండిప్రోలు గ్రామంలో గల జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలైనా కూడా ఇంతవరకు ఇంటర్మీడియట్ కళాశాల సమస్యలు పరిష్కరించకుండా పేద విద్యార్థులు చదువుకుంటున్న విద్యాలయాల్లో సరిగా గదులు లేక వర్షం వస్తే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చదువుకోవాలంటే స్కాలర్షిప్స్ అందక పెర్మనెంట్ లెక్చరర్ లేక అవస్థలు పడుతూ విద్యార్థులు చదువుతున్నారు కానీ గ్రామాల్లోకి వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేక ఆడపిల్లలు కళాశాలలో బాత్రూమ్స్ లేక ఇబ్బందులు పడుతున్నారు తాళ్లచెరువు, సుబ్లేడు, రఘునాథపాలెం, బస్సులు సమయానికి లేకపోవడంతో విద్యార్థులు ఇంటికి ఆలస్యంగా వెళ్లడంతో కుటుంబ సభ్యులు బెంబేలెత్తుతున్నారు తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లోకల్ ఎమ్మెల్యే ని ఎమ్మెల్సీ మంత్రులను ప్రజా ప్రతినిధులు స్పందించాలని డిమాండ్ చేశారు ఈ సమస్యల కు పరిష్కారం చూపనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ కార్యక్రమంలో ప్రియాంక, గోపి, రవితేజ, చిరంజీవి, భవాని, ఉమా, మహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలవరం ముంపు ప్రాంతంగా

# నెల్లిపాక గ్రామాన్ని ప్రకటించాలి

**అశ్వాపురం ఆగస్టు 29 (విజయం న్యూస్):** అశ్వాపురం మండలంలోని నెల్లిపాక పంచాయితీని పోలవరం ముంపు ప్రాంతంగా ప్రకటించి పోలవరం ప్యాకేజీ అందించాలని కోరుతూ సోమవారం కొత్తగూడెం



కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో నెల్లిపాక పంచాయితీ ప్రజలు కలెక్టర్‌ను కలిసి దరఖాస్తు అందచేశారు.గత నెలలో వచ్చిన గోదావారి వరదల కారణంగా మండలంలోని నెల్లిపాక పంచాయితీలోని మూడు గ్రామాలు పూర్తిస్థాయిలో నాలుగు రోజులపాటు నీటమునిగి ఉండటం తో ఇళ్లలోని దుస్తులు, వంటసామాగ్రి, ఎలక్ట్రానిక్ వస్తువులు, పూర్తిగా గోదావరి వరదలకు కొట్టుకపోయినాయని కలెక్టర్ కు గ్రామస్థులు తెలియచేశారు.

గత నెలలో వచ్చిన గోదావరి వరద అంతటి బీభత్సం సృష్టించడం గల కారణం తెలంగాణ ప్రక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో నిర్మాణం అవుతున్న పోలవరం ప్రాజెక్టు కు సంబంధించిన బ్యాక్ వాటర్ వలన ఇంతటి వరదలు వచ్చాయని, పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే మా నెల్లిపాక పంచాయితీ పూర్తిగా వరద నీటిలో ఉంటుందని కలెక్టర్ కు గ్రామస్థులు వివరించారు. కావున పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతంగా నెల్లిపాక పంచాయితీని ప్రక టించి, పోలవరం ప్యాకేజీ అందించి, సురక్షిత ప్రాంత లో పక్కా ఇల్లులు కట్టించి మమ్ములను ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

స్పందించిన కలెక్టర్ ఈ సమస్యను తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకవేలతానని, అట్టి విషయం లో పూర్తి స్థాయి లో వరద బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారని గ్రామస్థులు అన్నారు. ఈ కార్యక్రమం లో సూది రెడ్డి గోపిరెడ్డి, వరద బాధిత ,గ్రామస్థులు, పాల్గొన్నారు.



# అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

- గత కొన్ని రోజులుగా నడుస్తున్నా రేషన్ బియ్యం దందా.
- చూసి చూడనట్టు పట్టించుకోని అధికారులు.
- పిడి యోస్ బియ్యంతో అక్రమంగా సంపాదిస్తున్న మిల్లర్లు.

**అశ్వాపురం, ఆగస్టు 29, (విజయం న్యూస్):** అశ్వాపురం మండల కేంద్రంలోని బుడుగు బజార్ లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం ను సివిల్ సప్లై డిటి సుంకరి శ్రీనివాస్ పక్కా సమాచారం మేరకు ఆదివారం రాత్రి దాడి చేసి రేషన్ బియ్యం ను పట్టుకున్నారు. బుడుగు బజార్ కి చెందిన కోటేశ్వరరావు ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన పది క్వింటాల రేషన్ బియ్యం ను గోకినపల్లి బాబు ఇంట్లో రెండున్నర క్వింటాళ్ల రేషన్ బియ్యం ను స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేశారు. ఇలాగా మండలంలో అనేక చోట్ల అక్రమంగా రేషన్ బియ్యం తక్కువ రేటుకు కొని మిల్లర్లు అధిక రేటుతో ప్రజల సొమ్మును దోచుకుంటు న్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డిటి సుంకరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ దాడులు ఎప్పటికీ జరుగుతాయని ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం ను నిల్వ ఉంచిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తెలంగాణ నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాషా సేవలు అభినందనీయం

**ఖమ్మం ఆగస్టు29( విజయం న్యూస్):** తెలంగాణ నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ భాషా నియమితులై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం స్థానిక ఖమ్మం నగరంలోని పెన్షనర్ భవనంలో కేక్ కట్ చేసి



సన్మానించి ఆయన సంఘానికి చేసిన సేవలు అభినందనీయమని పలువురు జిల్లా రాష్ట్ర నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా సయ్యద్ భాష మాట్లాడుతూ ఈ సంవత్సరం కాలంలో సంఘ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశానని భవి ష్యత్తులో సంఘ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రహీం అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ సోందుమియా రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలు జానీ బేగం రాష్ట్ర ఉపాధ్యక్షులు లాల్జాన్ భాష జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ సఖినాభి షేక్ ఫరీద్ షేక్ సాయిబు హుస్సేన్ పోలిశెట్టి గూడెం సైదులు రహీం పాషా నాగ సైదులు ఖాజా మియా రఫీ సుజాతనగర్ చిన్న కాసిం తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఆధ్వర్యంలో కార్టన్ సెర్చ్

**అశ్వారావుపేట ఆగస్టు 29(విజయం న్యూస్):** సోమవారం ఉదయం 5 గంటల నుండి 7:30 గంటల సమయం వరకుఅశ్వారావుపేట సిఐ బాలక్రుష్ణ ఆధ్వ ర్యంలో దమ్మపేట ఎస్సై శ్రావణ్ కుమార్ మరియు సర్కిల్ సిబ్బంది అందరూ అశ్వారావుపేటలోని మారుతి నగర్ లో కార్టన్ %డ% సెర్చ్ నిర్వహించడం



జరిగినది. ఈ కార్యక్రమంలో అనుమానితులను పరిశీలించి సరైన కాగితాలు లేని 22 మోటార్ సైకిల్స్ ను సీజ్ చేయడం జరిగినది. ఎవరైనా కొత్త వ్యక్తులు అక్కడికి వచ్చిన వారిపై ఎటువంటి అనుమానం ఉన్న పోలీసు వారికి చెప్పవలసిందిగా చెప్పడమైనది. ప్రస్తుతం చిన్నపిల్లలపై జరిగే నేరాలు పైన సమాజంలో జరిగే సైబర్ నేరాలు పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది.

# గణేష్ మండపాలకు పోలీస్ వారి అనుమతి తప్పనిసరి : సీఐ

**అశ్వాపురం ఆగస్టు 29 (విజయం న్యూస్):** అశ్వాపురం మండల ప్రజలకు తెలియ జేయునది ఏమనగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించాలనుకునే భక్తులు, సంఘాల వారు, యువకులు http // policeportal.tspolice.gov.in లింక్ ద్వారా తప్పకుండా అనుమతి పొందాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం పోలీస్ వారి హెచ్చరిక మండలంలో జరుగుతున్నటువంటి గణేష్ ఉత్సవ కమిటీలకు వివిధ గ్రామ లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవాలు నిర్వహించదలచినవారు ముందస్తుగా కమిటీ ఏర్పాటు చేసుకోవాలి.



**ముఖ్యమైన అంశాలు.**

ఆ కమిటీ వారిదే పూర్తి బాధ్యత అనే గుర్తించాలి.

మున్సిపాలిటీ పంచాయతీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.

విద్యుత్ కలెక్షన్ల నిమిత్తం విద్యుత్ సంస్థ నుండి అనుమతి తప్పనిసరిగా పొందాలి.

గ్రామాలలో వివిధ కూడల్లో వద్ద మండపాలను ఏర్పాటు చేసుకుంటున్నామని పోలీస్ వారికి తప్పనిసరిగా తెలియజేయాలి.

మైకులు ఏర్పాటుకు మీసేవ పోలీసు వారి అనుమతి తప్పనిసరిగా ఉండాలి.

డిజె సౌండ్ అనుమతి లేదు అదే విధముగా గణేష్ మండపాల వద్ద రోడ్లు బ్లాక్ కావటం అంతరాయం ఏర్పడకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి.

ప్రశాంతమైన వాతావరణం లో అల్లర్లకు, ఇవ్వకుండా గణేష్ నవరాత్రులు ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సీఐ తెలిపారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం - పచ్చదనాన్ని పెంపొందిద్దాం

## మిషన్ భగీరథ గ్రిడ్ ఏ ఈ ఎం.చిరంజీవి

**కామేపల్లి ఆగస్టు29 (విజయం న్యూస్):** పచ్చదనాన్ని మరింతగా పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాల వారికి బంగారు భవిష్యత్తును అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ ఎం.చిరంజీవి, చిలుముల రమేష్ పిలుపు నిచ్చారు.ప్రపంచ నీటి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా మిషన్ భగీరథ కామేపల్లి మెయిన్ ట్యాంక్ ఆవరణంలో సోమ వారం కార్మికుల భాగస్వామ్యంతో పచ్చని మొక్కలను నాటారు. నాటిన మొక్కలకు నీళ్లు పోసి రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటిని సంరక్షిద్దాం అని,అవసరం మేరకు నీటిని విని యోగిం చాలని,వృధా కాకుండా చూడాలని కోరారు.నీటి వినియోగము, సంరక్షణపై అవగాహన అలవర్చుకోవాలని కోరారు.ప్రతి నీటి బొట్టును ఆదా చేయాలని అన్నారు. చీఫ్ ఇంజనీర్ సూచన మేరకు మెయిన్ ట్యాంక్ ఆవరణంలోకోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహిం చిన ఈ వన మహోత్సవ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు



గోకినేపల్లి నాగరాజు, చల్లా లక్ష్మణ్, చిల్లా కోటేశ్వరరావు, నేరెళ్ల వెంక టేశ్వర్లు, బోరి గొర్ల వెంకటేశ్వర్లు,పేరసాని సందీప్, కనికరపు సంపత్, కనికరపు వినయ్, బత్తుల మల్లయ్య, తమ్మిశెట్టి సంపత్ కుమార్, దేవుండ్ల కొండ, ఎర్ర బోయిన కిట్టు, చిల్లా సురేష్, వాంకుడోత్ శ్రీకాంత్, బానోత్ భాను తదితరులు పాల్గొని ఉత్సాహంగా మొక్కలు నాటారు.





# చిన్నారుల మట్టి గణపయ్య

- మట్టి గణపతులను పూజిద్దాం..పర్యావరణాన్ని కాపాడుకుందాం
- "స్మార్ట్ కిడ్జ్" పాఠశాలలో వివిధ ఆకృతులలో గణపతుల ప్రతిమలను ప్రదర్శించిన విద్యార్థులు.



**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 29(విజయంన్యూస్):** మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పిస్తూ "స్మార్ట్ కిడ్జ్" పాఠశాల చిన్నారులు వివిధ రూపాల్లో వినాయక విగ్రహాలను ప్రదర్శించారు.తోలుత విద్యార్థులు మట్టి, పిండితో, కూరగాయలతో, పసుపుతో, డ్రై ఫ్రూట్స్ తో, కాగితంతో, అదేవిధంగా ముగ్గులతో చక్కగా అలంకరించి ప్రదర్శించారు.వివిధ రకాలుగా తయారుచేసిన వినాయక విగ్రహాలు ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచాయి.చిన్నారులకు పర్యావరణ పరిరక్షించే విధంగా తగు జాగ్రత్తలు సూచనలు ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ మట్టితో తయారుచేసిన మట్టి వినాయక విగ్రహాలనే పూజించడం అదేవిధంగా నిమజ్జనం చేయడం ద్వారా, పర్యావరణాన్ని పరిరక్షించుకోగలమని, ఎకో ఫ్రెండ్లీ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం వలన పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి మార్గం సులువుగా ఉంటుందని ఆయన అన్నారు,దీనిని అవగాహన కల్పించడం కోసమే పాఠశాలలో వివిధ రూపాల్లో వినాయక విగ్రహాలను తయారు చేయించి చిన్నారులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని తీసుకున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు,సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## మండలం ముమ్మరంగా కోవిడ్ వ్యాక్సిన్‌లు

**అశ్వారావుపేట ఆగస్ట్ 28( విజయం న్యూస్):** అశ్వారావుపేట మండల వ్యాప్తంగా సోమవారం నాడు,కోవిడ్,భూస్టర్ డోస్,మరియు వ్యాక్సిన్ వేయనటువంటి వారికి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.మొదటి రోజు అశ్వరావుపేట మండలం లొ అయా సబ్సెంటర్ల వారిగా ఇలా ఉన్నాయి.అశ్వరావుపేట - 109 అశ్వరావుపేట పేట -2 లొ 77 అశ్వరావుపేట 3 లొ 105,అశ్వారావుపేట రూరల్ 70 పేరాయిగూడెం 79,నారం వారిగూడెం లొ 97 వేదాంతపురం 80 వినాయకపురం 60 నందిపాడు 68 కొత్త మామిళ్లవారిగూడెం 100 తిరుమలకుంట 91 రెడ్డి గూడెం 80 గుమ్మడపల్లి 63,నారాయణపురం 58,, అనంతారం40,కావడి గుండ్ల 74 మొత్తం 1211 వ్యాక్సిన్ లు వేసినట్లు అధికారులు తెలిపారు.

## సందీప్ కుటుంబానికి జడ్పీటీసీ, ఉపసర్పంచ్ నగదు వితరణ

**అశ్వాపురం ఆగస్టు 29 (విజయం న్యూస్):** అశ్వాపురం మండలంలోని తురుమలగూడెం గ్రామానికి చెందిన ధరావత్ సందీప్ (24) ఇటీవల మంచికంటి నగర్ వద్ద జరిగిన రోడ్ ప్రమాదంలో మృతి చెందాడు.సోమవారం నాడు ఉప-సర్పంచ్ భూక్యా చందు లాల్ మరియు సూదిరెడ్డి గోపిరెడ్డి కలిసి సందీప్



కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం వారి కుటుంబానికి 25,000/- రూపాయలను అందించారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ సందీప్ కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి అండగా నిలవాలని, దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలి అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గద్దల నాగేశ్వరరావు, మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ బాద్యులు ఇసంపల్లి కృష్ణ,నాని,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం

**పట్టు వీడని పాలెపొంగు సంధ్య"**

**తిరుమలాయపాలెం, ఆగస్టు 29 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని 10వ వార్డులో దశాబ్దాలుగా ఆ ప్రాంత ప్రజలను వెంటాడుతున్న (కాల్వర్ట్ డ్రైనేజ్) సమస్య తీర్చేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం శ్రీకారం చుట్టింది ప్రాంతం ప్రజలు సమస్యపై, స్థానిక వార్డ్ మెంబర్ పోలెపొంగు సంధ్య



గ్రామ పంచాయతీ పలు సమావేశలలో పట్టుపట్టగా నేటికి సమస్య పరిష్కరానికి నోచుకుంది.

గ్రామ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో భవిష్యత్ కాలాన్ని దృష్టిలో పెట్టుకొని శ్వాసత పరిష్కారంగా కాల్వర్టు డ్రైనేజ్ పనులు చేపట్టారు ఈ కార్యక్రమంలో చీమ భాస్కర్, కొమ్ము రమేష్, రామకృష్ణ, పోలేపొంగు బక్కయ్య, శ్రీను, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

### గొందిగూడెం నుండి మనుబోతుల గూడెం వరకు

## రోడ్డు, ఇసుక వాగుపై బ్రిడ్జిలు నిర్మించాలి

**- న్యూడెమోక్రసీ డిమాండ్**

**మణుగూరు ఆగస్టు 29 (విజయం న్యూస్):** అశ్వాపురం మండలంలోని గొందిగూడెం నుండి మనుబోతుల గూడెం వరకు, మరోవైపు గొందిగూడెం నుండి మామిళ్ళ వాయి వరకు, ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 25 గ్రామాలకు నిరంతరం రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఉన్న ఇసుక వాగు పై ఆరు చోట్ల, తుమ్మలచెరువు వాగు పై ఒకచోట బ్రిడ్జిలు నిర్మాణంతో పాటు, రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సోమవారం అశ్వాపురం మండలం గొందిగూడెం సమీపంలో ఇసుక వాగు వద్ద న్యూడెమోక్రసీ మణుగూరు సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఇసుక వాగు పై బ్రిడ్జిల నిర్మాణం తో పాటు, రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేపట్టారు ఈ సందర్భంగా మోరా రవి రాస్తారోకో లో పాల్గొని ప్రసంగిస్తూ.. పూర్తిగా ఆదివాసి ప్రాంతమైన మారుమూల అడవి గ్రామాల నుండి ప్రజలు తమ అవసరాల కోసం నిరంతరం అశ్వాపురం మండల కేంద్రంతో పాటు, వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారని, ఈ గ్రామాల ప్రజలకు ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే మండల కేంద్రానికి వెళ్లి రావడం లేదా పక్క గ్రామానికి వెళ్లి రావడం కూడా కత్తి మీద సాము చేయడం వంటి సాహసంతో కూడిన ప్రయాసగా మారిందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ప్రతి సంవత్సరం తమ ఆవేదనను అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకోవడం, వారు పెడచెవిన పెట్టడం, షరా మామూలుగా మారిందని పేర్కొన్నారు. పత్రికలు మీడియాలో అనేక కథనాలు వచ్చినప్పటికీ పట్టించుకున్న నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిసారి ఎన్నికల సందర్భంలో ఈ సమస్యపై హామీలు ఇవ్వడం తప్ప



పరిష్కారానికి అధికార యంత్రాంగం కానీ, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు కానీ, చిత్తశుద్ధితో పనిచేయలేదని ఆరోపిం చారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికార యంత్రాంగం దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి పూనుకోకుంటే న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ ప్రాంత ప్రజలతో కలిసి సమస్య పరిష్కారానికి దశలవారీ ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మణుగూరు సబ్ డివిజన్ కార్యదర్శి బండ్ల వెంకటేశ్వర్లు, పావురాల లాలయ్య, మడకం మల్లయ్య, గొంది వెంకటయ్య , శర్ప నాగేంద్రబాబు, నారాయణ, పద్మ, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

**బూర్గంపహాడ్, ఆగస్టు 29(విజయం న్యూస్):** బూర్గంపహాడ్ మండల బంధు కార్యక్రమం విజయవంతమవడంలో సహకరించిన వ్యాపారస్తులకు ఆటో యూనియన్ రైతులకు మహిళలకు పెద్దలకు యువకులకు అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదములు జేఏసీ కమిటీ తెలియజేశారు. 11వ రోజు దీక్షలో భాగంగా ఎనిమిదవ వార్డు సభ్యులు తోకల అనిత 9వ వార్డు సభ్యులు గోనెల దుర్గ తోకల, సతీష్ గోనెల,వెంకన్న



ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు పురుషులు దీక్షలో పాల్గొనడం జరిగింది.ఈ దీక్షలో పాల్గొన్న వారికి టిడిపి నాయకురాలు తాతా మాధవి లత ,మహిళ ఇంచార్జ్ కుంజా వెంకటరమణ,ఆకుల పద్మ తదితరులు పూలమాలు అందించి దీక్షను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముంపు ప్రాంత ప్రజల సమస్యను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా అఖిలపక్ష రాజకీయ ప్రముఖులందరూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.వీరి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం అఖిలపక్ష నాయకులందరూ బూర్గంపాడు మండల ప్రాంతాన్ని పోలవరం ముంపు బాధిత ప్రాంతంగా గుర్తించాలని త్వరలో పోలవరం అథారిటీ కమిటీ ఏర్పాటుచేసి,సర్వే నిర్వహించి ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ ప్రకటించాలని నినదించారు. ఈ కార్యక్రమంలో బంద్ కార్యక్రమంలో పాల్గొని దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలిపినటువంటి నాయకులు గ్రామ ప్రజలు ముఖ్యులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి నియోజకవర్గ నాయకులు బట్ట విజయ గాంధీ నాయకులు పోలపల్లి సుధాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మంద నాగరాజు మహిళా నాయకురాలు బర్ల నాగమణి టిడిపి మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీష్ నియోజకవర్గ మహిళా నాయ కురాలు తాత మధువీలత, ఆకుల పద్మ, సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, నాయకులు బయ్య రాము, సత్యనారాయణ సిపిఐ జిల్లా నాయకులు పేరాల శ్రీను, మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరావు,ముదిగొండ బాలకృష్ణ,బిజెపి మండల అధ్యక్షులు చుక్కపల్లి బాలాజీ, బిజెపి కిషన్ రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకట రెడ్డి, న్యూ సెంచరీ విద్యాసంస్థల అధినేత లైక్ ఆశిక్ చిప్పా రాజు, ఏఐవైఎఫ్ నాయకులు హుజూర్,ఆటో యూనియన్ నాయకులు కన్నా శ్రీను,గద్దల వీరయ్య భాస్కర్,టిడిపి భజన సతీష్,మొన్న మొహమ్మద్, బాబా షేక్,ఎడారి రాంబాబు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు,బాచి దాసరి సాంబ,బూపల్లి నరసింహారావు,చెక్కం సుబ్రహ్మణ్యం,తోకలు సతీష్, గోనెల వెంకన్న,డబ్బు రాయుడు,వెంకటేశ్వర్లు,కేసు పాక రామకృష్ణ, తోకల రవి, ప్రసాద్ రామ,తులసి గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## మండల సాధన సమితి అత్యవసర అఖిలపక్ష సమావేశం

**తిరుమలాయపాలెం, ఆగస్టు 29 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో అఖిలపక్ష మండల సాధన సమితి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా గోపగాని శంకర్రావు పాల్గొనగా కన్వీ నర్ గ్రామ సర్పంచ్ పొలెపొంగు సంజీవయ్య అధ్యక్షతన నిర్వహిం చడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన మండలాల ప్రక్రియను త్వరలో ప్రకటించనున్నట్లు తెలియడంతో సుబ్లేడు మండల సాధన సమితి ఆధ్వర్యంలో కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని సోయాబుల్లాఖాన్ జన్మస్థలం అయినందున సుబ్లేడు గ్రామమును తప్పని సరిగా మండల కేంద్రంగా ప్రకటించాలని సుదూర గ్రామ ప్రాంతా లకు సుబ్లేడు మండలం చెరువులో ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకోవాలని మండల సాధన సమితి కన్వీనర్ తెలియజేశారు ఈ సందర్భంగా పలువురు సమితి సభ్యులతో చర్చించి మరోసారి పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డిని సుబ్లేడు మండలం ప్రకటించేలా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ కి సమాచారం అందించాలని కోరుకోవాలని అన్నారు ఈ విషయమై



మండల సాధన సమితి సభ్యులందరూ ఏకతాటిపై ముందుకు సాగాలని కోరినారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వషపొంగు వీరన్న, ఎస్ఎంసి చైర్మన్ కామల్ల వీరయ్య, పత్రికా రిపోర్టర్ పి.వెంకన్న, మెట్టు ఆంజనేయులు, మెట్టు వెంకన్న, కంచం వీరన్న, గుంజ ఎలమంద, పొలెపొంగు బాలరాజు, తాళ్ల పెద్ద మల్లయ్య, మండల సాధన సమితి సభ్యులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సుబ్లేడు ఉన్నత పాఠశాలకు ఎస్ఎంసి చైర్మన్ కామల్ల వీరయ్య 2000 రూపాయలు వితరణ

**తిరుమలాయపాలెం, ఆగస్టు 29 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశంలో విద్యార్థుల పట్ల ఉండవలసిన క్రమశిక్షణ కార్యక్రమాలను అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పంచుకున్నారు పలు అంశాలపై





ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ పోలేపొంగు సంజీవయ్య మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు తీసుకుంటున్న జాగ్రత్తల కన్నా పాఠశాల సమయం ముగించిన అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులుగా తమ బిడ్డలను స్నేహితులతో కలిసి చెడు వ్యసనాలకు బానిస అవ్వకుండా ఆప్యాయంగా పలకరిస్తూ వారికి చదువు పట్ల ఎక్కువ ప్రోత్సాహం కలిగేలా జాగ్రత్తలను తీసుకోవాలని వివరించారు ఎస్ఎంసి చైర్మన్ కామల్ల వీరయ్య మాట్లాడుతూ గతంలో కన్నా ప్రస్తుతం మన పాఠశాలలో మెరుగైన వసతులతో కూడిన భోజనం విద్యను అందిస్తున్నామని ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థుల పట్ల స్నేహభావం చూపుతు పాఠాలు బోధిస్తున్నారని అన్నారు విద్యార్థుల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి విద్యా కమిటీ చైర్మన్ అధ్యాపక బృందం భోజనం చేసి కూరలో నాణ్యత లోపించిందని ఇక ముందు ఇలా జరగకుండా చూసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు వంట వారికి సూచించారు విద్యార్థులను తల్లిదండ్రులు పాఠశాలకు క్రమశిక్షణతో కూడిన పద్ధతులను అలవర్చుకుంటూ సరైన సమయానికి పాఠశాలకు పంపించాలని అన్నారు విద్యార్థులలో మనోధైర్యాన్ని పెంచేందుకు ప్రతి శనివారము సాయంత్రము చివరి గంటలో వ్యాసరచన డిబేట్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు డిబేట్లో పాల్గొని విజేతలుగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చామకూరి పార్థసారథి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు అనంతరం పేద విద్యార్థుల కొరకు ఎస్ఎంసి చైర్మన్ కామల్ల వీరయ్య రెండు వేల రూపాయలను పాఠశాల కు విరాళంగా అధ్యాపక బృందానికి అందజేశారు రాబోయే రోజుల్లో యువతే భావితరానికి తొలిమెట్టని ప్రతి విషయంలోనూ ధైర్యంగా ముందుండాలని విద్య పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రతిభ కలిగిన విద్యార్థులతో పోటీపడి పై చదువులలో రాణిస్తూ ముందుకు సాగాలని పెద్దపెద్ద పదోన్నతులు పొంది గ్రామానికి తల్లిదండ్రులకు గురువులకు పాఠశాలకు మంచి పేరును సాధించి పెట్టాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, మల్లి కార్జున, శైలజ, లావణ్య, భ్రమరాంబ, నాగమణి, లక్ష్మతి, నహీంపాషా, పి ఈ టి శివ, శాంతమ్మ, విద్యా కమిటీ మెంబర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల స్థలం బోర్డు తొలగించడం అమానుషం

**తిరుమలాయపాలెం, ఆగస్టు 29 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలంలో సుమారు 6 సంవత్సరాల క్రితం కేజీబీవీ బాలికల విద్యాలయం కళాశాల ఎదురుగా,ఎస్సీ కాలనీ వాసులు నివసించిన స్థలంను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల బాలురు



తిరుమలాయపాలెం నకు సుమారు 7 ఎకరాల భూమిని బిల్డింగ్ నిర్మించుకొనుటకు రాసి ఇచ్చారు తెలంగాణ ప్రభుత్వం ఇంతవరకు బడ్జెట్ లేదని కుంటి సాకులు చెప్తు బిల్డింగ్ నిర్మించకుండా కాలం వెళ్ల బుచ్చుతూ ఉన్నారు ఇరుకు గదుల లో విద్యార్థుల ను ఉంచి ఆడుకోవడానికి స్థలం కూడా లేని వాటర్ ప్రాబ్లమ్స్ తో విద్యార్థులు ఇబ్బంది పడుతూ ఎవరికి చెప్పుకున్నా సమస్య తీరక చేసేది లేక ప్రైవేట్ అద్దె భవనాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ, ఎస్సీ ,ఎస్టీ , ముస్లిం మైనార్టీ విద్యార్థులు, కాలం వెళ్లదీస్తున్నారు విద్యార్థులకు నాణ్యమైన విద్య మౌలిక సదుపాయాలు కల్పించకుండా విద్యా వ్యవస్థను కుట్ర పూరితంగా ఈ తెలంగాణ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది. కావున తొలగించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల బాలురు తిరుమలాయపాలెం ఖమ్మం జిల్లా, పేరుతో ఉన్న బోర్డును అక్కడ నుండి తొగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే అక్కడ బోర్డును ఏర్పాటు చేపించాలి బిల్డింగ్ నిర్మాణ పనులు త్వరగా మొదలు పెట్టి మండల కేంద్రంలో ఉన్న ,గురుకుల పాఠశాల ప్రస్తుతం బొమ్మ కాలేజీ లో ఉంది అక్కడ సరైన మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులను ఆదుకోవాలి ,మండలం ను అభివృద్ధి పథం లో ఉంచాలని కోరుతూ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం లను కొందరు అధికార పలుకుబడితో ఆక్రమించుకుంటున్నారు,అట్టి వారిపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని, కేజీబీవీ పాఠశాల ఎదురుగా ఉన్న చెట్ల పొదలను ,గుట్ట రాళ్ళను ,తీపించి చదును చేసి విద్యార్థులకు ఆటస్థల గ్రౌండ్ గా మార్చగలరని, డబుల్ బెడ్ రూమ్ దగ్గర గల పార్కులో,పిల్లలు,పెద్దలు ఉదయం వాకింగ్ చేసుకొనుటకు గేటు తాళం తీసి ఉంచాలని, డిమాండ్ చేస్తు MROకీ వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, మండల నాయకులు గోళ్ళ లింగయ్య ,బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము పూలే, MSP మండలనాయకులు పగిడిపల్లి బాబు, ఆర్.పి.ఎస్. జిల్లా నాయకులు రాంగోపాల్, వల్లపు గోపి,కొమ్ము నితీష్, మేగరాజు ,పోలెపొంగు రమేష్ ,కర్రీ నిఖిల్,స్వేరోస్ గురుకుల పాఠశాల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి ఉద్యోగికీ బదిలీ తప్పదు- ఏఈ మణిశంకర్ బదిలీ వీడ్కోల సభ

**అశ్వారావుపేట ఆగస్ట్ 29( విజయం న్యూస్):** ప్రతి ఉద్యోగికీ బదిలీ తప్పదని, ఆ సమయంలో వారు చేసిన సేవలు చిరస్థాయి గా నిలిచి పోతాయని మిషన్ భగీరథ సైట్ ఇంజనీర్ హరీష్ అన్నారు అశ్వారావుపేట, దమ్మపేట మిషన్ భగీరథ ఏఈగా విధులు నిర్వహిస్తున్న మణిశంకర్ ఖమ్మం బదిలీ అయ్యారు.బదిలీ సందర్భంగా అశ్వారావుపేట మండలం, దమ్మపేట మండలం, సత్తుపల్లి, వాల్వ్ ఆపరేటర్స్ మరియు ఆయనతో పనిచేసే ఎ.ఇ లు సూపర్వైజర్స్ అందరూ కలిసి సోమవారం నాడు సభ ఏర్పాటు చేసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈసందర్భంగా పలువురు వక్తలు.ప్రసంగించారు.ఆ ప్రసంగాలలో మణిశంకర్ అందించిన సేవలను ప్రశంసించారు భవిష్యత్తులో ఇంకా ఎంతో మంది మన్ననలు పొందాలని కొనియాడారు. ఖమ్మంలో కూడా ఇదే విధంగా సేవలనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఇతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.





# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ఎంపీడీఓ వెంకటపతి రాజు

**వైరా ఆగస్టు 29 ( విజయం న్యూస్):** తాటిపూడి గ్రామంలో రామకృష్ణకు డెంగ్యూ అని తెలుసుకొని రామకృష్ణ ఇంటికి వెళ్లి రామకృష్ణ ఆరోగ్యం వివరాలు తెలుసుకొని సీజనల్ వైరల్ ఫీవర్ డెంగ్యూ మలేరియా జ్వరంల నుండి జాగ్రత్త ఉండాలని, మన చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏ మాత్రం ఆరోగ్యం సహకరిచాపోయినా గ్రామ పంచాయతీ వారికీ గాని గ్రామం లో ఉన్నా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నా సిబ్బంది కి తెలియజేయండి అని వైరా ఎంపీడీవో గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటపతి రాజుతో పాటు పంచాయతీ సెక్రటరీ వేణు ఏఎన్ఎంలు విజయ లక్ష్మి జోతి ఆశ వర్కర్స్ ఝున్సీ పంచాయతీ సిబంది వేంకటేశ్వరావు రామకృష్ణ పాల్గొన్నారు.

# మోహన్ నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తికి ఆర్థిక సాయం

**వైరా ఆగస్టు 29 (విజయం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన గూడా నరసింహారావు హాస్పిటల్ వైద్య ఖర్చులకు నిమిత్తం ఇబ్బంది పడుతున్నారు అని తెలుసుకున్న బీజేవైఎం ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కట్రావత్ మోహన్ నాయక్ మోహన్ నాయక్ ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు మోహన్ నాయక్ వైరా నియోజకవర్గం లో యాక్సిడెంట్స్ కు గురైన వారికి అనారోగ్యం తో బాధపడుతున్న వారికి ఆపరేషన్ ఖర్చులు భరించలేని పేదవారికి తన వంతుగా ఆర్థిక సాయంని అందిస్తున్నారు ఇటీవల చాలా కుటుంబాలకు మోహన్



నాయక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో బీజేవైయం వైరా పట్టణ అధ్యక్షులు 4వార్డ్ ఇంచార్జ్ పిల్లి వెంకట సతీష్ బిజెపి వైరా అసెంబ్లీ కన్వీనర్ బండారు నరేష్ వైరా పట్టణ ప్రధాన కార్యదర్శి పాపగంటి నరేష్ బీజేవైయం ఉపాదక్షులు కూరగాయల దిలీప్ 197బూత్ అధ్యక్షులు పమ్మి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో

# జాతీయ క్రీడా దినోత్సవం

**వైరా ఆగస్టు 29 ( విజయం న్యూస్):** వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ఆదేశానుసారం ఈరోజు వైరా మండల టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు జువాజీ



నాగరాజు మరియు ఇండోర్ స్టేడియం క్రీడా కారులు సంయూక్త ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రపంచ ప్రభాత హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం - జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మార్కుఫైడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా టౌన్ రూరల్ %ు=హా% మండల అధ్యక్షులు దార్న రాజశేఖర్, డాక్టర్ కాపా మురళి కృష్ణ, లాయన్స్ క్లబ్ డాక్టర్ శ్యామ్ అంజాద్ వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళిలార్పించారు. తదితరులు పాల్గొన్నారు.



# రూ.680 కోట్ల పంట రుణాల లక్ష్యం

## సహకార సంఘాల బలోపేతానికి చర్యలు: డిసిసిబి చైర్మన్ కూరాకుల

**ఏన్కూరు, ఆగస్టు 29(విజయం న్యూస్):** జిల్లాలో ఈ ఏడాది రూ. 680 కోట్ల పంట రుణాల లక్ష్యంగా పెట్టుకున్నామని డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. సోమవారం ఏన్కూరులోని కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్ ను టిఎల్ పేట రోడ్డులోని నూతన భవనంలోకి మార్చారు. దీనిని డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా బ్యాంకుకు తాను చైర్మన్



అయ్యాక లాభాల బాటలోనికి తీసుకొచ్చామని, బ్యాంక్ టర్నోవర్ రూ. 2400 కోట్లు ఉన్నదని తెలిపారు. ఈ ఏడాది రూ. 680 కోట్ల పంట రుణాల లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ. 250 కోట్లకు చేరుకున్నామని, ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. సహకార సంఘాల బలోపేతంలో భాగంగా జిల్లాలోని 100 సహకార సంఘాలు ఉండగా ఒక్కో సంఘానికి రూ. 50 లక్షల రూపాయలు కేటాయించామని అన్నారు. ఏన్కూరులోని బ్రాంచ్ నుండి స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇచ్చామని, ముద్ర రుణాలు రూ. 50వేల నుండి రూ. 5 లక్షల వరకు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో అట్లూరి వీరబాబు, డైరెక్టర్ వేముల శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, బ్యాంకు మేనేజర్ కొప్పుల ఉపేంద్ర నాథ్, సూపర్వైజర్ చల్లా నాగరాజు, సొసైటీ సీఈవో నాగలక్ష్మి, సిబ్బంది అనురాధ, లక్ష్మణ్, మీరా, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హామీలే తప్ప అమలు చేయరు

## ముఖ్యమంత్రికి అది అలవాటే

## వీఆర్ఏల సమ్మెలో రేణుకా చౌదరి

**కూసుమంచి, ఆగస్టు 29(విజయంన్యూస్):** వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె 36వ రోజుకి చేరింది. సోమవారం వీఆర్ఏలు కూసుమంచిలో మాజీ ఎంపీ రేణుక చౌదరి గారిని కలిసి వీఆర్ఏల సమస్యలపై మెమోరండం ఇచ్చారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ప్రశ్నించమని కోరారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సమస్యలపై రేణుక చౌదరి గారు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి కి హామీ ఇవ్వడం కొత్తేం కాదని కానీ వాటిని అమలు చేయడంలో ముఖ్యమంత్రి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. స్వయానా ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలకే దిక్కు లేకపోతే సామాన్య ప్రజలకు ఇచ్చిన వందల



హామీల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని గల్లా పట్టి ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వీఆర్ఏలు కోరే న్యాయమైన డిమాండ్లైన పే స్కేల్,అర్హత కలిగిన వీఆర్ఏలుఅందరికీ ప్రమోషన్లు, 55 సంవత్సరములు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు వంటి డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఆర్ఏలు చేస్తున్న సమ్మెకు, భవిష్యత్తులో చేయబోయే ప్రత్యక్ష ఉద్యమానికి మా తరపున,మా పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు దారా శ్రీనివాసరావు, అన్వర్, రమేష్, రవి, సైదా, శ్రీను, వీరబాబు, నరేందర్, అనీల్, నాగమణి, రాము, శ్రీను, నర్సింగ్, వీరబాబు, మోహన్, కాంతారావు, భూపతి, ఉపేందర్, రియాజ్, రాజేశ్వరి, దేవయ్య, జాన్ బీ, హసీనా, పాక్య, విజయ పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా..

(మొదటి పేజీ తరువాయి)

రేషన్ దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఎప్పటికప్పుడు కొత్తదారులు వెతుక్కుంటూ దర్జాగా "భద్రం"గా తమ దందాను సాగిస్తున్నారు, తాజాగా అశ్వాపురం మండల కేంద్రంలోని ఓ రైస్ మిల్ అడ్డాగా మారింది అధికారుల కళ్ళు కప్పి మండల కేంద్రంలోని ఓ దళారి గ్రామాలలోని రేషన్ దుకాణాల వద్ద ఏజెంట్లను నియమించుకొని అక్కడ రూ8. రూపాయలకు బియ్యాన్ని కొనుగోలు చేసి మండల కేంద్రానికి తరలించి ఓ రైస్ మిల్లులో పిడిఎస్ బియ్యాన్ని నూకలుగా మార్చి యదేచ్చగా తమ దందాను కొనసాగిస్తున్నారు. గ్రామాలలో బియ్యాన్ని సేకరించిన దళారులు బియ్యాన్ని మినీ వాహనాల ద్వారా స్థావరానికి చేర్చి తమ దందాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఆ రైస్ మిల్లు పగలంతా మూసివేసి రాత్రిపూట పేదల నుండి కొనుగోలు చేసిన బియ్యాన్ని నూకలుగా మార్చి దందాను సాగిస్తూ సరిహద్దులు దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు, మండలంలోని బిజీ కొత్తూరు, మావిళ్ళవాయి ,తుమ్మలచెరువు, ఆనందపురం, చింతిరియాల,



మండికుంట, మల్లెలమడుగు, గ్రామాల నుండి బియ్యం స్మగ్లర్లు చట్టానికి చిక్కకుండా ఎప్పటికప్పుడు కొత్తదారులు వెతుక్కుంటూ దంధాను సాగిస్తున్నట్లు వినికిడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించాలంటే అనేక సమస్యలు ఎదురు కానుండటంతో అక్రమార్కులు తమ దందాను కొత్త మార్గం ఎంచుకున్నారు బియ్యాన్ని నూకలుగా మార్చి చింతూరు సత్తి చత్తీస్గడ్ ఒరిస్సా ప్రాంతాలకు తరలించి క్వింటా 2000 నుండి 2500 వరకు ధర పలకడంతో ఈ మార్గమే తమకు రాజమార్గమని కొత్తదారులతో దందాను సాగిస్తున్నారు.గ్రామాలలో బియ్యం మాఫియా రేషన్ కార్డుదారుల నుండి కిలో 8 రూపాయల నుండి పది రూపాయల వరకు కొనుగోలు చేసి బియ్యాన్ని నూకగా మార్చి బస్తాలలో నింపుతున్నారు. అనంతరం ఆ రైస్ మిల్ నూకలను దర్జాగా ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అడ్డు అదుపు లేకుండా అక్రమ దందా సాగుతున్న దందా వెనక సూత్రధారులు ఎవరనేది అధికారులకు తెలిసినా వారిచ్చే నెలవారి మామూళ్లకు చూడకపోవడంతో అక్రమ దందాకు అడ్డు కట్ట పడటం లేదనేది బహిరంగ రహస్యంగా కనిపిస్తుంది. దందా లో వాటాలు చేతులు మారుతుండడం స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధుల అండదండలు కూడా రేషన్ దందా బయటకు పక్కకుండా ఉండేందుకు వారికి కూడా నెలవారి మామూలు ముట్టజెప్పడం కారణంగా కనిపిస్తుంది. అశ్వాపురం గ్రామ శివారులోని ఓ రైస్ మిల్ అడ్డాగా చేసుకొని ఈ వ్యాపారం గత రెండు సంవత్సరాల కాలంగా యదేచ్చగా సాగుతుంది. పేదలకు దక్కాల్సిన పౌరసరఫరాల బియ్యాన్ని దళారులు పక్కదారి పట్టిస్తున్న పరిపాలన యంత్రాంగానికి ఏమాత్రం పట్టింపు లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ అక్రమ దందాపై ఉక్కు పాదం మోపుతున్నట్లు అధికారులు చెబుతున్న ఎక్కడా కూడా ఈ దందా ఆగడం లేదని ప్రజలు బహిరంగ విమర్శలు గుప్పిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన ఓ ప్రముఖ మిల్లు వ్యాపారి ఈ దందాకు పెద్దన్న పాత్ర పోషిస్తూ దందాలో చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తుంది.

అతని సొంత మిల్లులోనే నూకల దందా సాగిస్తూ లక్షలాది రూపాయల ను సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. ఇదంతా ఈ ప్రాంత వాసులకు బహిరంగ రహస్యమైన అయిన అంతా మామూలే అన్నట్లు చూసి చూడనట్లుగా అధికారులు వదిలేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ అక్రమ దందాపై అధికారులు అడపాదడపా దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. గత సంవత్సరం ఒక రైస్ మిల్ పై దాడులు జరిపి మూడున్నర క్వింటాల పిడిఎఫ్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు ఇప్పటివరకు మరెక్కడ అక్రమ రేషన్ దందాపై మచ్చుకైన దాడులు చేసిన సంఘటనలు కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు మండల కేంద్రంలో సాగుతున్న నూకల దందాపై చర్యలు చేపట్టి పేదల బియ్యాన్ని పేదల కడుపు నింపేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.


విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.

hanumananjaiah@gmail.com

సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం

ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,

ఆర్సీఇన్చార్జ్లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.